క్లుప్తంగా

కలెక్టర్‌కు సన్మానం



కలెక్టర్ రాజర్షిషాను సన్మానిస్తున్న దృశ్యం

నారాయణఖేడ్: సంగారెడ్డి జిల్లా అభివృద్ధికి అదనపు కలెక్టర్‌గా రాజర్షిషా ఎంతగానో కృషి చేశారని ఎంపీపీ కర్ర చాందీబాయి, జెడ్పీటీసీ లక్ష్మీబాయి, బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్ర రమేష్ చౌహాన్ తెలిపారు. మెదక్ కలెక్టర్‌గా పదోన్నతిపై వెళ్లిన ఆయనను బుధవారం నాయకులు సన్మానించారు.

విరాళం అందజేత



సాయం అందిస్తున్న కాటా సుధ

జిన్నారం(పటాన్‌చెరు): కానుకుంట గ్రామంలో నిర్వహించనున్న మల్లిఖార్జున స్వామి జాతర ఉత్సవాలకు కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కాటా సుధ విరాళం అందించారు. బుధవారం ఆలయ నిర్వాహకులకు రూ.15వేలను అందించారు. నిర్వాహకులు వెంకటేశ్, మల్లేశ్, భిక్షపతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు: పటాన్‌చెరు మండలం లక్దారం శివాలయంలో శివరాత్రి ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ నియోజవకర్గ ఇన్‌చార్జ్ కాట శ్రీనివాస్‌గౌడ్ రూ.25 వేల విరాళం అందించారు. కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం



శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రభాకర్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని బుధవారం ఎంపీటీసీ ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. నేత్ర సంబంధ సమస్యలు ఉన్నవారు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభాకర్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో నాయకులు, వైద్యులు పాల్గొన్నారు.


భక్తిశ్రద్ధలతో మహాపడిపూజ



పడిపూజలో భక్తులు

ఝరాసంగం(జహీరాబాద్): మండలంలోని ఏడాకులపల్లి గ్రామంలో శివదీక్షా పరులు బుధవారం భక్తిశ్రద్ధలతో మహాపడిపూజ నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో ఉత్సవ విగ్రహాలను ఉంచి పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరవగా, శివస్వాములు ఆటాపాటలతో భజనలు చేస్తూ, నృత్యాలు చేశారు. రాజ్‌కుమార్, రాజుగౌడ్, ప్రభు, నాగిశెట్టి, పీవీఆర్ పాటిల్, భీరప్ప, భద్రయ్య, అంజయ్య, నరసింగహగౌడ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

జేఈఈలో ప్రతిభ



విద్యార్థులతో ఉపాధ్యాయులు

హత్నూర(సంగారెడ్డి): మండల కేంద్రంలోని డాక్టర్ బీ.ఆర్ అంబేడ్కర్ గురుకుల కళాశాల విద్యార్థులు జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వెంకట వివేకానంద తెలిపారు. కళాశాలకు చెందిన 25 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.

జాతరకు సహకరించాలి

కోహీర్(జహీరాబాద్): మండలంలోని బడంపేట భద్రకాళి సమేత శ్రీ రాచన్నస్వామి వార్షిక జాతర విజయవంతానికి అధికారులు సహకరించాలని ఆలయ కార్యనిర్వాహణ అధికారి విభూతి శివరుద్రప్ప కోరారు. ఆలయ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన సమావేశం నిర్వహించారు. ఈ నెల 24 నుంచి 26 వరకు జాతర ఉంటుందని తెలిపారు. పాలకమండలి చైర్మన్ రాజు స్వామి, డాక్టర్ మనోజారెడ్డి, ఎస్ఐ సురేష్, కార్యదర్శి విజయకుమార్, మాజీ చైర్మన్లు రాచయ్య స్వామి పాల్గొన్నారు.

దుకాణాల కేటాయింపు

జహీరాబాద్: పట్టణంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మోడల్ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాలకు బుధ వారం వేలం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో నోడల్ అధికారి కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి 53 దుకాణాలకు నోటిఫికేషన్ ఇవ్వగా, 26 దుకాణాలను కేటాయించారు.

ఉత్సవాలకు సహకరించాలి

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: మహాశివరాత్రి సందర్భంగా బీరంగూడ శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో నిర్వహించే జాతర ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. జాతర ఏర్పాట్లపై బుధవారం ఆలయ ఆవరణలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఆలయ అధికారుల, ప్రజాప్రతినిధులు నిబద్ధతతో పనిచేయాలని, 16వ తేదీ లోపు అన్ని పనులు పూర్తి చేసి, భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఆర్టీసీ అధికారులు ప్రత్యేక సర్వీస్‌లను నడపాలని, స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు క్యూలైన్లు, చలువ పందిళ్లు, తాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 24 గంటల పాటు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. గతేడాది ఐదు లక్షల మంది భక్తులు జాతర హాజరయ్యారని, ఈసారి భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున తగినట్లుగా ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ఎంపీపీ దేవానందం, జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, దేవాలయ కమిటీ చైర్మన్ తులసి రెడ్డి, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప, ఆలయ ఈఓ శశిధర్, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, అధికారులు, టీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు బాల్ రెడ్డి పాల్గొన్నారు.

15న సంత్ సేవాలాల్ జయంతి

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఈనెల 15న పటాన్‌చెరులో వైభవంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, గిరిజన సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఉద్యోగుల సంఘం సభ్యులతో కలిసి వేడుకల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. పట్టణంలోని జీహెచ్ఎంసీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో వేడుకలు నిర్వహిస్తామని, అన్ని తండాల నుంచి గిరిజనులు హాజరయ్యేలా చూడాలని సూచించారు. సంస్కృతి సంప్రదాయాలను చాటేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, గుమ్మడిదల జెడ్పీటీసీ కుమార్ గౌడ్, పటాన్ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఎంపీడీఓ బన్సీలాల్, సర్పంచ్ లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ నరసింహ, తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిపి రాథోడ్, బంజారా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధిహామీని సద్వినియోగం చేసుకోండి



పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ చాందీబాయి

నారాయణఖేడ్: గ్రామాల్లో పని కల్పించేందుకు నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షురాలు కర్ర చాందీబాయి చౌహాన్ సూచించారు. ఖేడ్ మండలం చల్లగిద్ద తండాలో బుధవారం ఉపాధి పనులను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు ఉపాధిహామీ పథకం ద్వారా పనులు ప్రారంభించి కూలీలకు ఉపాధి కల్పించాలన్నారు. గ్రామాల్లోని రైతులకు సంబంధించిన చేలకు వెళ్లే దారిలో ఫార్మేషన్‌రోడ్లు, గ్రామాలకు లింకు రోడ్లను ఉపాధిహామీ పథకం ద్వారా రూపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్ర సుశీల, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలి

ఎంపీపీ రవీందర్‌గౌడ్



సైన్స్ పరికరాలను అందిస్తున్న ఎంపీపీ

జిన్నారం(పటాన్‌చెరు): విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలని జిన్నారం ఎంపీపీ రవీందర్‌గౌడ్ సూచించారు. మండలంలోని వావిలాల, నల్తూర్, జిన్నారం, మంగంపేట, కొడకంచి, మాదారం గ్రామాల ప్రభుత్వ పాఠశాలలకు డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ అందించిన సైన్స్ ల్యాబ్ పరికారాలను ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. విద్యార్థులకు ఉపయోగపడే సైన్స్ ల్యాబ్ మెటీరియల్‌ను అందించిన రెడ్డీస్ ఫౌండేషన్ యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, పాఠశాలల ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

'అవగాహన లేకుండా విమర్శలు సరికాదు'



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

పటాన్‌చెరు టౌన్: రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాటా శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని బీఆర్ఎస్ పటాన్‌చెరు నాయకులు విమర్శించారు. బుధవారం పటాన్‌చెరు మండల అధ్యక్షుడు పాండు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. భానూరు పంచాయతీ పరిధిలోని పశువైద్యశాలకు సంబంధించిన ప్రహరీని ఇటీవల సర్పంచ్, కొందరు వార్డు సభ్యులు ధ్వంసం చేసి వ్యాపార సముదాయం నిర్మించడంతో సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. విచారణ అనంతరం పనులు నిలిపివేశారని, దీనిపై కాంగ్రెస్ నాయకుడు కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అడ్డుకుంటున్నారంటూ అవగాహన లేకుండా విమర్శలు చేయడం సరికాదన్నారు. అక్రమ నిర్మాణాలు ఎవరు చేపట్టినా చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, అజ్మత్, సాయినాథ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఆరోగ్యం



విజేత జట్టుతో ఎంపీపీ యాదమ్మ, తదితరులు

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): క్రీడలతో ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత సొంతం అవుతుందని ఎంపీపీ తొంట యాదమ్మ అన్నారు. మండలంలోని వెల్టూర్లో మాజీ ఎంపీపీ పబ్బతి లక్ష్మమ్మబుచ్చిరెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో హాజరై విజేతలకు ట్రోపీలను అందజేశారు. విన్నర్ బ్లుస్టర్ టీంకు రూ.50వేలు, రన్నరప్ రాయల్ లెజెండ్ టీంకు రూ.20వేల నగదును సర్పంచ్ పబ్బతి లక్ష్మారెడ్డి అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడా పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్ర జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, సుదీర్ రెడ్డి, సత్యనారాయణ, రవి, దాస్, సురేష్, రాజు, సామెల్ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ అంజయ్య

సదాశివపేట(సంగారెడ్డి): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈఓ దండు అంజయ్య పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని సిద్దాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం నిర్వహణపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ విద్యార్థికి 20 గ్రాముల పప్పు, వారానికి మూడు సార్లు గుడ్లు, 100 గ్రాముల సన్న బియ్యంతో భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. బోధనలో టీచింగ్ మెటీరియల్ ఉపయోగించాలని, ప్రతీ నెలా అభ్యసన మూల్యాంకణం చేసి హెచ్‌ఎంతో సమీక్ష నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుదర్శనం, సీఆర్పీ రాజేశ్వర్ పాల్గొన్నారు.

మూడో రోజు యాత్ర



మాట్లాడుతున్న సంజీవ్‌రెడ్డి

మనూరు(నారాయణఖేడ్): కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న హాథ్ సే హాథ్ జోడో యాత్ర మండలంలో మూడో రోజు కొనసాగింది. మండలంలోని దుదగొండ, ఘట్‌లింగంపల్లి, రాణాపూర్ గ్రామాల్లో నిర్వహించిన యాత్రలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని అన్నారు. నాయకులు భోజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ రాజు పాల్గొన్నారు.

నిర్లక్ష్యంతోనే ప్రమాదం

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని గడ్డపోతారం పారిశ్రామిక వాడలో యాజమాన్యం నిర్లక్ష్యంతో లీఫార్మా పరిశ్రమలో అగ్ని ప్రమాదం జరిగిందని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు రాజయ్య ఆరోపించారు. సీఐటీయూ నాయకుడు రాజయ్య ఆధ్వర్యంలో బుధవారం ప్రమాదంలో గాయపడిన కార్మికుల వివరాలు తెలుపకుండా యాజమాన్యం గోప్యత పాటించడం సరికాదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అర్హులకు డబుల్ బెడ్రూం ఇళ్లు అందించాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్



మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

సదాశివపేట(సంగారెడ్డి): అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈనెల 9న నిర్వహించే చలో హైదరాబాద్‌లో కార్యక్రమంలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని అన్నారు. సిద్దాపూర్ కాలనీలో రైతుల నుంచి భూమిని కొనుగోలుచేసి ఏళ్లు గడుస్తున్నా పేదలకు ఇళ్ల స్థలాలు చూపించడం లేదని ఆరోపించారు. అర్హులను గుర్తించి తక్షణం ఇళ్ల స్థలాలు చూపించాలన్నారు. వ్యాపారాలు చేస్తున్న వారికే అధికారులు డబుల్ బెడ్రూం ఇళ్లను మంజూరు చేస్తున్నారని, విచారణ చేపట్టి అర్హులకు అందించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నర్సింలు, రాజయ్య, మల్లేశం, శ్రీనివాస్, భూషణం, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ



విగ్రహ ప్రతిష్ఠ పూజలు చేస్తున్న దృశ్యం

నర్సాపూర్ రూరల్: మండలంలోని లింగాపూర్ నిర్మించిన సీతారామచంద్ర స్వామి ఆలయంలో బుధవారం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పూజారి హరి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, గురుపూజ, గోపూజ, స్వస్తివాచనం, ప్రతిస్థానకల్పం, పుణ్యాహవాచనం, పంచగవ్యప్రాశనం, రక్షాబంధనం, యాగశాల ప్రవేశం, అఖండ దీపస్థాపన, మృతంగ్రహణం అంకురారోహణం, వాస్తు, క్షేత్రపాలక, నవగ్రహ మంటప సర్వతో భద్ర మండల దేవతాహ్వానం, మహా కలశ స్థాపన, దేవతా మూలమంత్ర అనుష్టాన పూజలు నిర్వహించారు. సాయంత్రం అగ్నిమథనం, అగ్ని ప్రతిష్ఠ, జలాదివాసం, ప్రదోష పూజ, మంగళహారతి చేశారు. నిత్య అన్నదానం కోసం బీఆర్ఎస్ నాయకుడు పైడి శ్రీధర్ గుప్తా పది క్వింటాల బియ్యం అందజేశారు.

హనుమాన్ ఆలయ వార్షికోత్సవం



పూజలు చేస్తున్న భక్తులు

జోగిపేట(అందోల్): జోగిపేట మార్కెట్ యార్డ్ ఆవరణలో పంచముఖ హనుమాన్ ఆలయ 20వ వార్షిక వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. వర్తక సంఘం ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ మన్‌సాన్‌పల్లి మల్లిఖార్జున్ గుప్తా, పట్టణ వర్తక సంఘ అధ్యక్షుడు రంగ సురేష్ గుప్తా, మాజీ ఎంపీపీ రామాగౌడ్, వర్తక సంఘం నాయకులు నార్ల శంకర్ గుప్తా, నాగరాజు, భిక్షపతి, తోటయ్య, ఆంజనేయులు, శ్రీనివాస్, పూజారి గిరిధర్ పంతులు, నాయకులు మురళి, ప్రవీణ్, రాము, వెంకటేశం, గోపాల్, విఠల్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

కన్యకా పరమేశ్వరీ ఆలయంలో పూజలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సంగారెడ్డి టౌన్: పట్టణంలోని శ్రీవాసవి కనకా పరమేశ్వ ఆలయ తృతీయ వార్షికోత్సవ బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ జ్యోతిర్వాస్తు విద్యా పీఠం వ్యవస్థాపకుడు డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి, ఆలయ కమిటీ అధ్యక్షుడు తోపాజి అనంతకృష్ణ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, గణపతి పూజ, యాగశాల మంటపం తదితర పూజా చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజు, కోశాధికారి మల్లేశం ఉపాధ్యక్షుడు రాధాకిషన్, కార్యనిర్వాహక కార్యదర్శి విద్యాసాగర్, ఆర్య వైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు కృష్ణమూర్తి, కోశాధికారి పుల్లూరి ప్రకాష్, మహిళా విభాగం గౌరవాధ్యక్షురాలు తేజవతి అధ్యక్షురాలు కటకం నాగలక్ష్మి పాల్గొన్నారు.

ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం



ఉత్సవ ఏర్పాట్ల పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

పటాన్‌చెరు టౌన్: మహాశివరాత్రి ఉత్సవాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తామని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం చైతన్య నగర్ కాలనీలోని శివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గూడెం మధుసూధన్ రెడ్డితో కలిసి మాట్లాడారు. అర్చకులు, పండితులు, పెద్దలతో చర్చించి ఫిబ్రవరి 17న నుంచి మార్చి 19వరకు ఉత్సవాలను నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హారిక విజయ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉర్సే షరీఫ్ జాతర



చాదర్ సమర్పిస్తున్న జెడ్పీటీసీ, తదితరులు

న్యాల్‌కల్(జహీరాబాద్): న్యాల్‌కల్ గ్రామ శివారు ఉర్సే షరీఫ్ పీర్ గైబ్ సాహెబ్ దర్గాలో ఉత్సవాలు కొనసాగుతున్నాయి. బుధవారం ఉదయం దర్గా వద్ద ప్రజలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రాత్రి నిర్వహించిన ఖవ్వాలి ఆకట్టుకుంది. ఉత్సవాలకు పరిసర ప్రాంతాలతో పాటు కర్ణాటక నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. న్యాల్‌కల్ జెడ్పీటీసీ స్వప్న, బీఆర్ఎస్ నాయకుడు సయ్యద్ షకీల్ తదితరులు దర్గా వద్ద దట్టీలు సమర్పించి ప్రార్థనలు చేశారు. వారితో నాయకులు బస్వరాజ్, సంజీవయ్య, శివు స్వామి, ముస్తఫా తదితరులు ఉన్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

సంక్షిప్త వార్తలు

◆ **10న జాబ్ మేళా**

సంగారెడ్డి టౌన్: పట్టణంలో సెయింట్ ఆంథోనీ మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 10న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జవహర్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు టాస్క్ ఆధ్వర్యంలో ఐదు కంపెనీల ప్రతినిధులు మేళాలలో పాల్గొంటారని, పది, ఇంటర్, డిగ్రీ, బీ ఫార్మసీ, ఎంఫార్మసీ చేసిన విద్యార్థులు హాజరు కావాలని అన్నారు. పూర్తి వివరాలకు 9989289036 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

◆ **సకాలంలో వేతనాలు అందించాలి**

నారాయణఖేడ్: ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రతీ నెల 1న వేతనాలు అందించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎన్.సంతోష్‌కుమార్, నాయకులు అప్పారావు, సర్దార్, రోజీ, హనుమంత్, మహాదేవ్‌లు డిమాండ్ చేశారు. ఖేడ్‌లో బుధవారం విలేకరులతో మాట్లాడారు. ప్రతీ నెలా 1 నుంచి 15వ తేదీ వరకు వేతనాలు రాకపోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ప్రభుత్వం ఉపాధ్యాయులపై చిన్నచూపు చూడడం సరికాదని, ప్రభుత్వం స్పందించకుంటే ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

◆ **ఉపాధి కల్పిస్తాం**

రాయికోడ్(అందోల్): జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 1,352 మంది కూలీలకు పనులు కల్పించినట్లు ఎంపీడీఓ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కూలీలకు పని కల్పించేందుకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని, జాబ్ కార్డు కలిగి వారందరికీ ఉపాధి కల్పిస్తామని తెలిపారు. కూలీల సంఖ్య పెంచేందుకు ఫీల్డ్ అసిస్టెంట్‌లు, కార్యదర్శులతో సమీక్ష నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

◆ **పెన్షన్ ఆలస్యం చేయొద్దు**

నారాయణఖేడ్: రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం సకాలంలో పెన్షన్ అందించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మీర్ అంజద్ అలీ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ .. గతంలో ప్రతీ నెల 1న పెన్షన్ డబ్బులు ఖాతాలో వేసేవారని, కొద్ది నెలలుగా తీవ్ర జాప్యం జరుగుతుందని వాపోయారు. పెన్షనల్ ఆలస్యం కావడంతో చేతిలో డబ్బులు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. జనవరి నెలకు సంబంధించిన పెన్షన్ డబ్బులు 8వ తేదీ వచ్చినా తమకు ఇంకా అందలేదని, ప్రభుత్వం స్పందించి సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు.

◆ **కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**

కొండాపూర్(సంగారెడ్డి): భవన నిర్మాణరంగంలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సునీత అన్నారు. బుధవారం సంగారెడ్డిలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపకార్మిక శాఖ కమిషనర్ రవీందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శివ శంకర్, జనార్దన్, సుమన్ భూదేవి, మమత తదితరులు పాల్గొన్నారు.

◆ **స్వయం ఉపాధితో రాణించాలి**

జహీరాబాద్: అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని యువత స్వయం ఉపాధితో రాణించాలని జీకాట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఢిల్లీ వసంత్ అన్నారు. బుధవారం జహీరాబాద్‌లోని ఆర్.ఎల్ కన్వెన్షన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. యువత ఉద్యోగం, ఉపాధి కోసం ఊరిని, కన్నవారిని వదిలి వెళ్లకుండా స్థానికంగా ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని ఎదగాలన్నారు. సదస్సులో జనార్దన్ డిక్కీ, యూనస్ ఖాన్, శ్రీను, స్టీవెన్ పాల్గొన్నారు.

◆ **మండల కమిటీ నియామకం**

హత్నూర(సంగారెడ్డి): కురుమ సంఘం మండల కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కడల రాములు, ఉపాధ్యక్షుడిగా కడాల రాజు, కార్యదర్శికురుమ కుమార్, సహాయ కార్యదర్శికడల సత్యనారాయణ, కోశాధికారి కృష్ణ, సలహాదారు మల్కయ్య, సభ్యులు గోపాల్, శార్లయ్య, నారాయణ, నర్సింలు, కురుమ శంకరయ్యను ఎన్నుకున్నట్లు తెలిపారు. కురుమ సంఘం యూత్ కమిటీ అధ్యక్షుడిగా నాగరాజు, ఉపాధ్యక్షుడి శివరాజ్, కార్యదర్శి కురుమ సురేష్, సహాయ కార్యదర్శి మనోజ్, కోశాధికారి నర్సింలు, సలహాదారి భిక్షపతి, సభ్యులు సురేష్, బాలరాజ్, కుమార్, వెంకటేష్, శేఖర్ తదితరులను ఎన్నుకున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

◆ **సమస్యల పరిష్కారానికి కృషి**

సంగారెడ్డి టౌన్: గౌడ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎక్సైజ్ సూపరింటెండెంట్ గాయత్రి అన్నారు. బుధవారం గౌడ జన హక్కుల పోరాట సమితి నూతన కేలండర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు గౌడ్, అధ్యక్షుడు యాదగిరి, శేఖర్ తదిరులు పాల్గొన్నారు.

◆ **నేడు సాయిబాబా ఆలయంలో పూజలు**

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండలంలోని ఇశ్రితాబాద్ సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మండలంలోని ప్రజలు భక్తులు, హాజరు కావాలని కోరారు.

◆ **ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ**

కొండాపూర్(సంగారెడ్డి): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని ఆరోపిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం సంగారెడ్డిలో మాస్టర్ డిగ్రీ కళాశాల నుంచి ఐబీ వరకు ర్యాలీ నిర్వహించారు. జిల్లా కార్యదర్శి రమేశ్ మాట్లాడుతూ.. బడ్జెట్లో విద్యారంగానికి ప్రాధాన్యం ఇవ్వలేదని, కేటాయించిన నిధులతో యూనివర్సిటీ ఉద్యోగులకు జీతాలకు కూడా సరిపోవని విమర్శించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సాక్షి, కృష్ణ, పాండు, రాజ్ కుమార్ తదితరులున్నారు.

◆ **విద్యారంగంపై నిర్లక్ష్యం సరికాదు**

జోగిపేట(అందోల్): విద్యారంగంపై నిర్లక్ష్యం సరికాదని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల మహేశ్ అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తక్కువగా నిధులు కేటాయించడంపై ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం జోగిపేటలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. కొఠారి కమిషన్ ప్రకారం విద్యకు 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి నిధులపై పునసమీక్ష చేయాలని కోరారు. రవి, శ్రీకాంత్, రాజు, అనిల్, శ్యామల, కల్పన, అఖిల, మానస పాల్గొన్నారు.

◆ **దివ్యాంగులకు ప్రాధాన్యం శూన్యం**

నారాయణఖేడ్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వలేదని ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్షుడు బస్వరాజ్ పాటిల్, ఖేడ్ డివిజన్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు దత్తు, ఇస్మాయిల్ ఆరోపించారు. బుధవారం ఖేడ్‌లో విలేకరులతో మాట్లాడారు. 20లక్షల మంది దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ఎలాంటి ప్రత్యేక నిధులు మంజూరు చేయలేదని అన్నారు. మానసిక దివ్యాంగుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపై చెప్పాలని డిమాండ్ చేశారు.